ప్రజాశక్తి

ఆదివారం 2 జులై 2023 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఐఎఫ్ఎస్‌లో మొదటి ర్యాంక్

జాతీయస్థాయిలో బాపట్ల యువకుడి ప్రతిభ



శ్రీకాంత్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)- 2022 ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) శనివారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో బాపట్లకు చెందిన కొల్లూరు వెంకట శ్రీకాంత్ అఖిల భారత స్థాయిలో తొలి ర్యాంక్ సాధించారు. గత ఏడాది యూపీఎస్సీ పరీక్షలు నిర్వహించి ఈ జూన్ నెలలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 147 మంది అభ్యర్థులు యూపీ ఎస్సీకి ఎంపికయ్యారు. బాపట్లకు చెందిన శ్రీకాంత్ ఆలిండియాలో తొలి ర్యాంక్ సాధించాడు. కాగా జనరల్ కేటగిరీలో 39 మంది, ఇడబ్ల్యుఎస్ కోటాలో 21 మంది, ఓబిసి కోటాలో 54, ఎస్‌సి కోటాలో 22 మంది, ఎస్టీ కోటాలో 11 మంది ఎంపికయ్యారు. బాపట్లలోని కర్లపాలెం రోడ్డులో నివశించే శ్రీకాంత్ తండ్రి బ్యాంక్ మేనేజర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఉత్తమ ర్యాంక్ సాధించిన శ్రీకాంత్‌ను పలువురు అభినందించారు.

ఏసీబీకి చిక్కిన గ్రామ సర్వేయర్

రూ.4 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



ఏసీబీకి పట్టుబడ్డ షబ్బీర్ హుస్సేన్

ప్రజాశకి-భట్టిప్రోలు(వేమూరు)

గ్రామ సచివాలయ సర్వేయర్ రూ.4 వేలు లంచం తీసుకుంటుండగా పక్కా స్కెచ్‌తో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్న సంఘటన శనివారం వేమూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామ సచివాలయ సర్వేయర్‌గా పనిచేస్తున్న షేక్ షబ్బీర్ హుస్సేన్ పెరవలి పాలెం గ్రామానికి చెందిన జవ్వాజి రత్తమ్మకు సంబంధించిన పొలం సర్వేకు సంబంధించి లంచం డిమాండ్ చేశారు. జవాజి రత్తమ్మ కుమారుడు జవ్వాజి వెంకటేశ్వరరావు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గ్రామంలోని రత్తమ్మకు చెందిన 1.37 సెంట్లు ఉండగా అందులో 1.27 సెంట్లు ఆన్లైన్లో ఎక్కించారు. మిగిలిన 13 సెంట్ల ఆన్లైన్లో ఎక్కించేందుకు 21వ తేదీన దరఖాస్తు చేసుకోగా ▶ 2లో

ఓటు..డౌటు..!

- ఓటర్ల జాబితాలపై పెరుగుతున్న కలవరం
- తొలగిస్తున్నారంటూ తెలుగుదేశం నేతల ఫిర్యాదులు
- అధికారులపై పెరుగుతున్న రాజకీయ ఒత్తిళ్లు



దొంగ ఓట్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నేతలు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఓటర్ల జాబితాలపై మళ్లీ కలవరం మొదలైంది. ఓటు హక్కు పదిలం అనే మాట ప్రశ్నార్థకమైంది. అర్హులందరికీ ఓట్లు ఉంటాయా? లేదా? అనే అనుమానాలు పెరుగుతున్నాయి. అధికారులపై పాలకపక్ష నేతలు తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు చేస్తున్నారు. తమకు వ్యతిరేకంగా ఉన్న వర్గాల ఓట్లు తీసేసేందుకు కసరత్తు సాగుతోందన్న చర్చ కూడా రాజకీయవర్గాల్లో సాగుతోంది. ఎప్పుడూ జరిగే తంతే ఇప్పుడూ సాగుతోంది. అయితే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే.. కమిషన్ పరిధిలో పనిచేసే అధికారులు కూడా పక్షపాతం లేకుండా చేయాలి. పాలకపక్షం చెప్పుచేతుల్లో ఉండే అధికారులు నిష్పక్షపాతంగా ఎంత మేరకు వ్యవహరిస్తున్నారనేదీ ప్రశ్నార్థకంగా మారింది.

ప్రస్తుతం ప్రతిపక్షం ఓట్ల తొలగిం పులు జరుగుతున్నాయంటూ ఆందోళనకు దిగింది. కలెక్టరేట్ వద్ద ధర్నా కూడా చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రంతో పాటు తొలగింపులు, జాబితాల్లో అవకతవకలపై క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారం ఇచ్చారు. ఇప్పటి వరకూ జరిగిన కొన్ని తప్పిదాలను పరిశీలిస్తే ఓటర్ల జాబితాలపైనే సందేహాలు కలుగుతున్నాయి. మరో పదిరోజుల్లో కొత్త జాబితాలు రానున్నాయి. వాటిల్లో ఎంత మందికి ఓట్లు ఉన్నాయి? ఎంత మందిఅర్హులకు తీసేశారనేదీ తేలనుంది. గత జనవరిలో ఓటర్ల జాబితాలను తయారు చేశారు. అప్పటివరకూ దరఖాస్తు చేసుకున్న వారిని పరిశీలించి జాబితాల్లో చేర్చారు. ఎన్నికలు సమీపిస్తున్నందున మళ్లీ చేర్పులకు అవకాశం ఇచ్చారు. ఆన్‌లైనులోనూ ఓటు కోసం దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. అధికారులు మాత్రం మొక్కుబడిగానే వీటిపై దృష్టి సారించారు. అనేక రకాలుగా అవకతవకలు కనిపిస్తున్నాయి. ఒక కుటుంబం నుంచి ఇద్దరు లేదా నలుగురు దరఖాస్తు చేసుకుంటే వారికి వేర్వేరు బూతుల్లో కల్పించారు. అడ్రసులు మారిపోతున్నాయి. ఆన్‌లైనులో ధరఖాస్తు చేసుకున్న వాటిని బూతుస్థాయి సిబ్బందికి పంపుతున్నారు. బిఎల్ఓలు పూర్తిగా విచారణ చేసి ఏ బూతుపరిధిలో ఈ ధరఖాస్తు దారుడు ఉన్నాడనేది కూడా చూడకుండా తమ పరిధిలో లేరంటూ తిరస్కరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ధరఖాస్తులు వృథా అవుతున్నాయి. అర్హులకు ఓటు రావడం లేదంటున్నారు. తహశీల్దారు లాగిన్ నుంచి బిఎల్ఓలకు విచారణ కోసం వెళ్లే వాటిపైనా స్పష్టత లేదు. ఇలా కూడా గందరగోళంగా మారాయి. ఆన్‌లైనులో ధరఖాస్తు చేసుకుంటే ఓటు వస్తుందా? లేదా? అనేదీ స్పష్టత లేదు. విచారణ చేసి జాబితాల్లో ఎక్కించాలి. ఈ ప్రక్రియ కూడా సజావుగా లేదు. అనుమానాలకు తావిస్తోంది. ఇక ఒకే అడ్రసుపై పదుల సంఖ్యలో ఓట్లు కనిపిస్తున్నాయి. ▶ 2లో

చంద్రబాబుకు

ఓటమి భయం పట్టుకుంది..

- టిడిపి పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారు
- రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

టిడిపి పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారని రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. అందుకు భిన్నంగా జగనన్న ప్రభుత్వం సచివాలయాల ద్వారా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. శనివారం పెద్ద దోర్నాల పంచాయతీ కార్యాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. జగనన్న ప్రవేశ పెట్టిన పథకాలను చూస్తుంటే చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. దమ్ముంటే తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేస్తానని చెప్పి ఎన్నికలకు రాగలరా.? అని సవాలు విసిరారు. జగనన్న పథకాలను చూసి దేశం మొత్తం హర్షిస్తుందని చెప్పారు. దమ్మున్న నాయకుడు జగనన్న అని అభివర్ణించారు. జగనన్న మదిలో నుంచి వచ్చిన కొత్త పథకం జగనన్న సురక్ష అని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో పథకాలు ప్రజలకు అందుతుండగా ఇంకా ఎక్కడైనా మిగిలిపోయిన ప్రజల సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరించే దిశగా దేశ చరిత్రలో ఇది వినూత్న పథకమన్నారు. గతంలో జన్మభూమి కమిటీలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. జగనన్న పారదర్శక పాలనతో తనకు ఓటు వేయకపోయినా, అర్హత ఉంటే చాలు పథకాలు అందాలని ఆదేశిస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ఇంకా పథకాల పరంపర కొనసాగుతుందని చెప్పారు. అనతంరం సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వెరిఫికేషన్ చేశారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, ఎంపిడివో విజయ, ఎంపిపి గుమ్మా జద్మ. యల్లేష్, సర్పంచ్‌లు చిత్తూరి హారిక, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, పవన్‌కుమార్, నాయకులు వెన్నా కాశిరెడ్డి, అల్లు ఆంజనేయరెడ్డి, ఉప సర్పంచ్ రసూల్, లాలు నాయక్, డిటి అరుణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్‌రావు

కమ్యూనిస్టుల త్యాగాలు మీకు తెలుసా?

- చంద్రబాబు, పవన్ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో ముందుకెళ్తున్నారు..
- వాళ్లిద్దరూ కాషాయ రంగులో కలిసిపోయారు..
- ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి

ప్రజాశక్తి-శింగరాయకొండ

'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కాషాయరంగులో కలిసి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో ముందుకు పోతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. భీమవరం సభలో కమ్యూనిస్టు నాయకుల పేర్లు చెప్పుకొని పవన్‌కళ్యాణ్ ముందుకు పోతున్నారన్నారు. 'ఆ కమ్యూనిస్టుల త్యాగాలు నీకు పూర్తిగా తెలుసా.?' అంటూ పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించారు. శనివారం శింగరాయకొండలో వైసీపీ నాయకులు షేక్.ఇస్మాయిల్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పేద ప్రజల కోసమే పనిచేస్తుందని, కమ్యూనిస్టు పార్టీల ఆలోచనలను అనుగుణంగా పేదల పక్షాన నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు బిజెపిలోని ఆర్ఎస్ఎస్ సిద్ధాంతంతో ముందుకు పోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిసి ▶ 2లో

ఓటు..డౌటు.!

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు పట్టణంలో మిలటరీ కాలనీలో ఒక రేకుల షెడ్డులో 35 ఓట్లు ఉన్నట్లు తేలాయి. తెలుగుదేశం నేతలు వీటిని ఆధారాలతో సహా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఇలాంటి వాటిని సక్రమంగా పరిశీలించడం లేదు. ఈ తరహా ఓట్లు ఎవరికి బలం ఉంటే వాళ్లు దొంగోట్లు వేసుకోవడానికి దోహదపడతాయి. పోలింగు సమయంలో గొడవలకు ఇలాంటి ఓట్లే కారణంగా మారతాయి. తెలిసి కూడా అధికారులు వీటిని పట్టించుకోవడం లేదు. అనేక చోట్ల ఇలాంటివి వస్తున్నాయి. ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నారు. అయినా ఓటర్ల జాబితాలు సక్రమంగా మాత్రం కనిపించడం లేదు. నియోజకవర్గాల్లో తమకు అనుకూలంగా ఉన్నారనే భావనతో భారీగా ఓట్లు తీసేస్తున్నారంటూ తెలుగుదేశం నేతలు ఫిర్యాదులు చేస్తున్నారు. ఓటర్ల జాబితాలను పరిశీలనకు ప్రత్యేక బృందాలు పెట్టుకున్నారు. బూతుస్థాయిలో ఓట్ల పరిశీలన చేపట్టారు. అధికారపార్టీ నేతల ఒత్తిళ్లతో అధికారులు ఓట్లు తీసేస్తున్నారనే ఆందోళనలో ఉన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం నేతలు అందరూ ఓటర్ల జాబితాలపైనే కేంద్రీకరించారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న నియోజకవర్గాల్లోనే వైసిపి ఇన్‌ఛార్జిలు ఓట్లు తొలగింపులకు సన్నాహాల్లో ఉన్నారనే చర్చ కూడాసాగుతోంది. దీనిపై తెలుగుదేశం నేతలు కూడా అప్రమత్తమయ్యారు. ఏదేమైనా ఓటు హక్కుపై ఇపుడు నమ్మకం సడులుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదే...

కమ్యూనిస్టుల త్యాగాలు మీకు తెలుసా?

(మొదటిపేజీ తరువాయి)

పని చేస్తామని చెబుతున్నారని, అంటే ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలతో ముందుకు పోతున్నారన్నారు. గతంలో పవన్‌కళ్యాణ్ కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకుని మీ వైపే ఉంటానని చెప్పి, మీ ఆలోచనలు అమలు చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పుడేమో ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలు అమలు చేస్తూ బిజెపి నాయకుల మాటలు నమ్మి వారాహిని పేరుతో నారా వాహిని నడుపుతున్నారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలతో ఉన్న నువ్వు కమ్యూనిస్టుల గురించి మాట్లాడే అర్హత లేదని వివరించారు. సినిమాలు వేరు రాజకీయాలు వేరు ఇది పవన్‌కళ్యాణ్ గుర్తు పెట్టుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు షేక్.ఇస్మాయిల్, రాపూరి ప్రభావతి, శీలం రాము, చింతల వెంకటేశ్వర్లు, చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యవసాయ దినోత్సవం

ప్రజాశక్తి-భట్టిప్రోలు



వ్యవసాయ అధికారికి సన్మానం

వ్యవసాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం మండల వ్యవసాధికారి మీరయ్యను ఘనంగా సత్కరించారు. ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ్ భాస్కరిలు భట్టిప్రోల-1 రైతు భరోసా కేంద్రంలో మీరయ్యను దుశ్శాలువతో సన్మానించి మాట్లాడుతూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వారికి తగిన సలహాలు సూచనలు అందించాలని అన్నారు. వ్యవసాయ సిబ్బంది ఆయా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ప్రభుత్వం అమలు చేసే పథకాలు వివరించి వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలు రజని, మైత్రి, రత్నరాజు, నరేష్, నాయకుల మల్లేశ్వరరావు, బాలాజీ తదితరులు ఉన్నారు.



ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న రమాదేవి

'ప్రజాశక్తి' డాక్టర్స్ డే సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా ప్రజాశక్తి డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ జిల్లా లెప్రసి అధికారి రమాదేవి ఆవిష్కరించారు. శనివారం బాపట్ల ఏరియా వైద్యశాలలో ఆయన కార్యాలయంలో డాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ ప్రజాశక్తి డాక్టర్స్ డే ప్రత్యేక సంచిక ప్రచురించటం అభినందనీయమన్నారు. ఇతర వైద్య అధికారులు ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీకి పట్టుబడ్డ గ్రామ సర్వేయర్

(మొదటిపేజీ తరువాయి)

24వ తేదీన సర్వే నిర్వహించారు. అందుకు సంబంధించి పత్రాన్ని అందించేందుకు లంచం డిమాండ్ చేయగా రత్తమ్మ కుమారుడు వెంకటేశ్వరరావు అవినీతి అధికారులను శాఖ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద వెంకటేశ్వరరావు నుంచి గ్రామ సర్వేయర్ రూ.4 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేశారు.

వైద్యుల దినోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



సంచికను ఆవిష్కరిస్తున్న డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తదితరులు

ప్రజాశక్తి-రేపల్లె: బాపట్ల జిల్లా రేపల్లె విఎన్ఎం పిల్లల వైద్యశాలలో ప్రజాశక్తి రూపొందించిన జాతీయ వైద్యుల దినోత్సవ ప్రత్యేక సంచికను డాక్టర్ వసంతం వీరరాఘ వయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక అన్ని రంగాలలో తనదైన శైలిలో వార్త కథనాలను అందిస్తోందని అన్నారు. అలాంటి కోవలో ప్రజాశక్తి కథనాలను ఇష్టపడే వారిలో తాను కూడా ఉన్నానని తెలిపారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్న పత్రికల్లో ప్రజాశక్తి ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా వైద్యుల గొప్పతనాన్ని సమాజానికి తెలియజేసేలా జాతీయ వైద్యుల దినోత్సవ ప్రత్యేక సంచికను తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ, అదేవిధంగా సమస్యలను ఎండగట్టడంలోనూ విన్నూత పద్ధతులలో ఆలోచించటం ప్రజాశక్తికే చెల్లుతుందన్నారు. పట్టణంలో డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను ఆవిష్కరించడం పట్టణ ప్రత్యేకతను చాటిందని అన్నారు. అలాగే కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చి కృషి చేస్తున్న పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్స్ డే ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో ప్రజాశక్తి సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Notice of the day fixed for Settling a Sale Proclaimation

Order 21 rule 66 C.P.C.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 97/2022
ఇన్
ఓ.ఎస్. 36/2020

ఉప్పలపాటి నరసయ్య .... డిహెచ్ఆర్
వర్సెస్
ద్రోణాదుల సుబ్బమ్మ వగైరా .... జెడిఆర్

2వ జెడిఆర్
ద్రోణాదుల అనూష, భర్త: కేశవరావు
వయసు: 25 సం।।లు, హిందూ, వ్యవసాయం
నివాసం: డోర్ నెం: 2-589, గంగవరం గ్రామం,
పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి, డిహెచ్ఆర్ డిక్రీ బాకీని రాబట్టుకొను నిమిత్తం ఇ.పి. షెడ్యూలు ఆస్తిని వేలం నిమిత్తం దాఖలు చేసినందున, వేలం షరతులు నిర్ణయించుటకు ఇందు విషయమై నీకు ఆక్షేపణలు ఉన్న యెడల 19-7-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 19-07-2023 — వి.శ్రీనివాసరావు
మార్కాపురం — అడ్వకేట్, మార్కాపురం

నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ జిల్లా జడ్జి వారి కోర్టులో

IA NO : 744/2023
In
OS NO :6/2023

రావూరి లింగారెడ్డి .....పిటీషనరు
వర్సెస్
ఉప్పలపాటి ఏడుకొండలు మరియు ఇతరులు ....రెస్పాండెంట్

టు
ఆర్2) ఉప్పలపాటి హరిప్రసాదరాజు
తండ్రి నరసింహారాజు డోర్ నెంబర్ 3-5-31,
వయస్సు 57 సంవత్సరాలు, హిందూ, బిజినెస్,
మామిడిపాలెం, ఒంగోలు
ఆర్3) స్వర్ణ ఆనంద్ బాబు
తండ్రి కోటేశ్వరరావు, హిందూ వయస్సు 62
సంవత్సరాలు బిజినెస్ ,డోర్ నెంబర్ 35-4-91
గద్దలగుంట, ఒంగోలు

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటిషనరు పై నెంబర్ దావాలో తనను 3వ ప్రతివాదిగా చేర్పించమని కోరుచూ పై తెలిపిన పిటిషన్ను ఆర్డర్ 1 రూల్ 10 సిపిసి ప్రకారం దాఖలు చేసుకొనియున్నాడు, సదరు పిటిషను మీ నోటీసు నిమిత్తం పై కోర్టు వారి ఎదుట తేది 26-07-2023 కి వాయిదా అయి ఉన్నది, అందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలున్నను పై తెలిపిన కోర్టు వారి ఎదుట ఆ ఉదయం 10:30కి హాజరపడి మనవి చేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది, లేని యెడల మీ పరోక్షమందు పై తెలిపిన పిటిషన్ను తీర్మానించదరు అని తెలుసుకోనేది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

ఒంగోలు
తేది:01-07-2023 — ఇట్లు

యం.అజయ్ బాబు
జి.రామమూర్తి
పిటిషనర్ తరపు అడ్వకేట్లు,
ఒంగోలు

కోర్టు నోటీసు
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 162/2021
in
A.S : 3/2017

బిట్వీన్:-
జరుగుల వెంకటశేషారావు వగైరాలు ... పిటిషనర్స్/అప్పిలెంట్లు
V/s
దుద్దుకూరు యెహోషువా వగైరాలు ...రెస్పాండెంట్లు

To
1) R5: పులి నర్సయ్య S/o తిమోతి @ రోశయ్య
2) R6: పులి మార్కు S/o నర్సయ్య.
వీరిద్దరూ R/o కంకటపాలెం గ్రామం,
బాపట్ల మండలం మరియు బాపట్ల జిల్లా .

అను మీకు పై నంబరు అప్పీలులోని పై I.A.లో అనేక సార్లు నోటీసులు పంపిననూ చేరక తిరిగి వచ్చిచున్నందున, ఈ పత్రిక ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా, మీరు పై కోర్టు లో వాయిదా ది.10-7-2023న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షపణలు తెలుపు కొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా : 10-07-2023.
పర్చూరు : 01-07-2023

ఇట్లు
యార్లగడ్డ వెంకటేశ్వరరావు
పిటీషనర్స్ /అప్పిలెంట్సు
తరుపున న్యాయవాది, పర్చూరు

కోర్టు నోటీసు
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 163/2021
in
A.S : 3/2017

బిట్వీన్:-
జరుగుల వెంకటశేషారావు వగైరాలు ... పిటిషనర్స్/అప్పిలెంట్లు
V/s
దుద్దుకూరు యెహోషువా వగైరాలు ...రెస్పాండెంట్లు

To
1) R5: పులి నర్సయ్య S/o తిమోతి @ రోశయ్య
2) R6: పులి మార్కు S/o నర్సయ్య.
వీరిద్దరూ R/o కంకటపాలెం గ్రామం,
బాపట్ల మండలం మరియు బాపట్ల జిల్లా .

అను మీకు పై నంబరు అప్పీలులోని పై I.A.లో అనేక సార్లు నోటీసులు పంపిననూ చేరక తిరిగి వచ్చిచున్నందున, ఈ పత్రిక ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా, మీరు పై కోర్టు లో వాయిదా ది.10-7-2023న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షపణలు తెలుపు కొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా : 10-07-2023.
పర్చూరు : 01-07-2023

ఇట్లు
యార్లగడ్డ వెంకటేశ్వరరావు
పిటీషనర్స్ /అప్పిలెంట్సు
తరుపున న్యాయవాది, పర్చూరు

కోర్టు నోటీసు
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 164/2021
in
A.S : 3/2017

బిట్వీన్:-
జరుగుల వెంకటశేషారావు వగైరాలు ... పిటిషనర్స్/అప్పిలెంట్లు
V/s
దుద్దుకూరు యెహోషువా వగైరాలు ...రెస్పాండెంట్లు

To
1) R5: పులి నర్సయ్య S/o తిమోతి @ రోశయ్య
2) R6: పులి మార్కు S/o నర్సయ్య.
వీరిద్దరూ R/o కంకటపాలెం గ్రామం,
బాపట్ల మండలం మరియు బాపట్ల జిల్లా .

అను మీకు పై నంబరు అప్పీలులోని పై I.A.లో అనేక సార్లు నోటీసులు పంపిననూ చేరక తిరిగి వచ్చిచున్నందున, ఈ పత్రిక ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా, మీరు పై కోర్టు లో వాయిదా ది.10-7-2023న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షపణలు తెలుపు కొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా : 10-07-2023.
పర్చూరు : 01-07-2023

ఇట్లు
యార్లగడ్డ వెంకటేశ్వరరావు
పిటీషనర్స్ /అప్పిలెంట్సు
తరుపున న్యాయవాది, పర్చూరు

గ్రామ పంచాయతీ కార్యాలయం
తిమ్మసముద్రం - నాగులుప్పలపాడు మండలం,పకాశం జిల్లా.

ఆర్.ఓ.సి.నెం:08/2023 — **బహిరంగ వేలం ప్రకటన** — తేది :28-06-2023.

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం పరిధి లోని ఈదిగువ తెలపబడిన చెరువులు మరియు కుంటల యందు చేపలు వేసి పట్టుకొనుటకు గాను 2023-2024(1433 పసలి)మరియు 2024-2025 (1434పసలి)సంవత్సరములకు బహిరంగవేలంపాటలు తేది. 07-07-2023 న ఉదయం 11.గంటలకు తిమ్మసముద్రం గ్రామపంచాయతీ కార్యాలయం నందు జరుగును. పాటల యందు పాల్గొను వారు ఈ దిగువన తెలిపిన విధంగా ధరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనవచ్చును.

వరుసనెం	చెరువు/కుంటపేరు	చెల్లించవలసిన ధరావత్తు	సర్వే నెంబరు	విస్తీర్ణం
1.	పాత ఊరచెరువు .	రూ.25000/-	114/1	ఎ.15.00
2.	అనకొమ్ము	రూ.3000/-	144/1	ఎ.0.70
3.	అక్కన కుంట	రూ.22000/-	40/2	ఎ.7.36
4.	మాదిగ కుంట	రూ.6000/-	68/0.	ఎ.8.12
5.	మాలపల్లి కుంట	రూ.500/-	119/0.	ఎ.0.60

టెండరు షరుతులు మరియు ఇతర నియమనిబంధనలను గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

కంచర్ల సాల్మన్ రాజు
సర్పంచ్
గ్రామ పంచాయతీ
తిమ్మసముద్రం

ఇంకొల్లు చంద్రశేఖరరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ
తిమ్మసముద్రం

16 ఏళ్లుగా ఆక్రమణలో దళితుల భూమి

- పట్టించుకోని అధికారులు -చోద్యం చూస్తున్న పాలకులు

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయతీ కొత్తపాలెంలో 16 ఏళ్ళగా దళితుల పొలం ఆక్రమణకు గురైంది.అదే గ్రామంలోని తానాకాలనీకి చెందిన బాధిత కుటుంబం అప్పటి నుండి తమ భూమి దక్కించుకోనేందుకు పోరాడుతూనే ఉంది. బాదిత కుటుంబానికి చెందిన అద్దంకి దీనారావు కథనం ప్రకారం...1978లో తమ కుటుంబానికి 5 ఎకరాల 61 సెంట్ల భూమి ఉంది.ఆగ్రామంలో అధిక జనాభ కలిగిన సామాజిక వర్గం ఆక్రమించారు సదరు భూమి అంతా కూడా రెవెన్యూ రికార్డులలో తమ పేరుతోనే ఇప్పటికి ఉందని బాధితులు వాపోతున్నారు. అప్పటి జిల్లా కలెక్టర్లు అయిన బీ ఉదయలక్ష్మి, దేవానంద్‌లు కూడా సంబంధిత మండల రెవిన్యూ అధికారులకు లెటర్లు రాసి పంపారు. 2007 నుండి తమ భూమిపై పోరాటం చేస్తున్నాము. శనివారం భూమి సర్వే చేసి కొలతలకు వస్తామని చెప్పి మరల మంగళవారం కొలతలకు వస్తామని రెవెన్యూ అధికారులు చెప్పారన్నారు.కేసు పెట్టెందుకు కూడా మమ్మల్ని వెళ్ళనీయుండా భయభ్రాంతులకు గురిస్తున్నారని చెప్పారు. ఎస్సీ ఎస్టీ భూములు ఎవరూ ఆక్రమించుకోకూడదు అని చట్టం వున్నా అన్యాక్రాంతం అవడం చాలా బాధాకరం. గత్యంతరం లేకపోవడంతో మీడియాతో తమ గోడు వెళ్ళబోసుకోంటే న్యాయం జరిగిద్దని తమకు చెప్పుకొంటున్నామన్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు బోరున విలపిస్తున్నారు.

'పోలవరం' పాదయాత్రకు

విరాళాల సేకరణ

ప్రజాశక్తి-రేపల్లె

పోలవరం ప్రాజెక్ట్ వల్ల మునిగిపోయే ముంపు గ్రామాల్లో నిర్వాసితుల అదుకోవాలని జూన్ 20 నెల్లిపాక నుంచి జూలై 4 విజయవాడ వరకు జరుగుతున్న పాదయాత్రకు సంఘీభావంగా ఈరోజు సీఐటీయూ ప్రచారం విరాళాలు సేకరణ జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేపల్లె పట్టణంలో కార్మికులు పని ప్రదేశాల్లో సీఐటీయూగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతు దేశవ్యాప్తంగా రైతులు, కార్మికుల ఐక్యంగా పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని అన్నారు. రాష్ట్రంలో పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలని జరుగుతున్న రైతులు, ఆదివాసీలు సీపీఎంగా చేస్తున్నా పాదయత్ర జయప్రదం కోసం జూలై 1న రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ప్రచారం నిర్వహించి, విరాళాలు సేకరించారు. రాష్ట్రంలో ఒక కీలక సమస్యగా ఉన్న పోలవరం నిర్వసితుల సమస్య పరిష్కారం అయ్యేవరకు జరిగే పోరాటాల్లో సిఐటియు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రేపల్లె నాయకులు డి శ్రీనివాసరావు, చిట్టిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వాసవీ క్లబ్ చేయూత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

దేశరక్షణలో ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుతున్న జవాన్‌లకు దేశానికి అన్నం పెడుతున్న రైతులకు వాసవీక్లబ్ చేయూత నందిస్తుందని వాసవిక్లబ్ ఇంటర్ నేషనల్ ఉపాదక్షులు కొంజేటి వెంకట సురేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో మార్పుల నేపథ్యంలో వ్యవసాయానికి దూరమవుతున్న రైతన్నలను ప్రోత్సహించేందుకు వాసవీక్లబ్ తరపున ఇద్దరు రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేశారు. అదేవిధంగా దేశరక్షణలో భాగస్వామ్యం వహిస్తున్న ఇద్దరు జవాన్లకు డాక్టర్సు దినోత్సవం సందర్భంగా ఇద్దరు డాక్టర్లను సన్మానించి ప్రోత్సాహ బహుమతి అందజేశారు. అదేవిధంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మరో మహిళకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సేదతీరేందుకు అమరా రాంబాబు అందచేసిన నాలుగు బల్లలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. రెండు రోజులపాటు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా వ్యవసాయం నిలబడే విధంగా రైతులను ప్రోత్సహించేదుకు వాసవి క్లబ్ ద్వారా ప్రోత్సాహం కల్పించడం జరుగుతుందన్నారు. రైతు లేకపోతే ఆహార సమస్య ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందన్నారు. సామాజిక సేవాకార్యకర్త టి శామ్యూల్ మాట్లాడూతూ గ్రామంలో ఎవరికి ఏమి సమస్య వచ్చిన మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ వాసవిక్లబ్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ మల్టిబుల్ ఉపాధ్యక్షులు సాయి నాగభూషణం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర, రీజనల్ చైర్ పర్సన్ చుండూరి గాయత్రి, సెక్రటరీ ఏ శ్రీదేవి, వాసవీక్లబ్ అధ్యక్షులు దేసు రవి సుధాకర్, రాజేష్, అమరా వేణు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'రోటరీ' పంగులూరు అధ్యక్షుడిగా హనుమంతరావు

ప్రజాశక్తి-పంగులూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు 16వ అధ్యక్షుడిగా, పంగులూరు గ్రామానికి చెందిన కరణం హనుమంతరావు ఆదివారం ప్రమాణం చేయనున్నారు. సేవా కార్యక్రమాల పట్ల ఎక్కువ మక్కువ చూపే హనుమంతరావు రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోటరీ క్లబ్ పంగులూరు క్లబ్బును 2008లో ఏర్పాటు చేశారు. ఇప్పటికి 16 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ తన సేవలను పంగులూరు మండలంలో విస్తరించింది. పేద ప్రజలకు కళ్ళ శుక్లాల ఆపరేషన్లు చేయించడంతోపాటు, పాఠశాలల్లో విద్యార్థులకు బెంచీలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, మహిళలకు కుట్టు మిషన్లు, రోడ్ల వెంట మొక్కలు నాటటం, మినరల్ వాటర్ ప్లాంట్ల ద్వారా తక్కువ ధరకు నాణ్యమైన తాగునీటిని అందించటం, వికలాంగులకు మూడు చక్రాల బళ్ళు, చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు, పేదరికంతో ఇబ్బంది పడే వారికి రకరకాల సేవలను అందిస్తూ రోటరీ క్లబ్ పంగులూరు, పంగులూరులో అనతి కాలంలో సేవలను విస్తత పరిచింది. ప్రతి ఏటా నూతన కమిటీని ఎన్నుకునే క్లబ్ సాంప్రదాయం ప్రకారం, ఇప్పటివరకు క్లబ్ సెక్రటరీగా పనిచేసిన కరణం హనుమంతరావు ఇప్పుడు అధ్యక్షుడిగా ఆదివారం ప్రమాణం చేయబోతున్నాడు. ఆయనతో పాటు సెక్రటరీగా ఎస్కే కాలేషావళి, ట్రెజరర్‌గా గుర్రం ఆంజనేయులు ప్రమాణం చేయబోతున్నారు. కరణం హనుమంతరావు చిన్నతనం నుంచి సేవా కార్యక్రమాలు, క్రీడల పట్ల ఆసక్తిని కనపరిచేవారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహణలో కూడా ఆయన సహకారం అందించేవారు. రోటరీక్లబ్ అధ్యక్షుడిగా తనకిష్టమైన సామాజిక సేవలను విస్తత పరుస్తారని హనుమంతరావు చెప్పారు.

చిరుధాన్యాలలో పోషక విలువలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

భారతీయ వంటకాలలో ఒకప్పుడు బాగా వాడుకలో ఉన్న ప్రధానమైన, పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి చెప్పారు. బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో శనివారం 'చిరు ధాన్యాల్లో విలువ జోడింపు ద్వారా వ్యవస్థాపకత ఎలా చేయవచ్చు' అన్న అంశంపై ఆమె ప్రసంగించారు. వీటిని తక్కువ భూమిలో, పరిమిత నీటిపారుదల సౌకర్యాలు ఉన్న ప్రాంతంల్లో పండించవచ్చుని తెలిపారు. భారత ప్రభుత్వం దేశీయ వినియోగం, ఎగుమతి రెండింటికీ ఆహార ఉత్పత్తిని పెంచడానికి హైబ్రిడ్, అధిక దిగుబడి నిచ్చే గోధుమలు, బియ్యం పండించే విధంగా రైతులను ప్రోత్సహించిందని తెలిపారు. ఇందువల్ల చిరుధాన్యాలు అనేవి గ్రామీణ, గిరిజన వర్గాల ఆహారంగా చూస్తున్నారని, ఇక ఆ దృక్పథం మార్చుకొని చిరుధాన్యాలను పోషకాహారంగా ప్రజలకు తెలియజేసే బాధ్యత ఆహార సాంకేతిక నిపుణులు అయిన ప్రతి విద్యార్థి కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ వై రాధ, ప్రొఫెసర్ డాక్టర్ వివి సత్యనారాయణ, వినోద, బోధన సిబ్బంది సిహెచ్ సామేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ విమల బేరా, కె సౌజన్య, డాక్టర్ ఎస్ బ్లెస్సీ, ఫణి బోధనా సాగర్, శ్రీనివాస్, ప్రీతి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు అభినందనీయులు: ఎంపిపి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు అభినందనీయులని ఎంపిపి డివి లలిత కుమారి అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని శనివారం భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పద్మజను వైద్యశాలలో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం వైద్యశాలల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని భట్టిప్రోలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే ప్రజలకు ఏకైక వైద్యశాల అన్నారు. అలాగే వెల్లటూరులో వెంకటేశ్వర వైద్యశాల వైద్యులు రమేష్‌ను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. అదేవిధంగా భట్టిప్రోలులో ఎన్నోఏళ్లుగా ప్రజారోగ్యం ద్వారా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు నాగ శేషుబాబు, కృష్ణ ప్రసాద్‌ను విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి శివరాం ప్రసాద్, కొల్లూరు, కిరణ్ కుమార్‌లు సన్మానించారు.

సమస్యల పరిష్కారానికే 'సురక్ష'

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

రాష్ట్రంలో అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని ఏ కుటుంబం ఉండకూడదు అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బల్లికురవ అంబడిపూడి గ్రామాలలో జగనన్న సురక్ష క్యాంపులను ఆయన పరిశీలించి పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక రాష్ట్రంలో 90 శాతం పైగా కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా నెల రోజులు పాటు అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తారన్నారు. చిన్న చిన్న పొరపాట్ల కారణంగా పథకాలు రాని అర్హులను గుర్తించి వారికి కావలసిన ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందజేసి పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పార్టీలకతీతంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతం హామీలకు పైగా నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, తహశీల్దారు కె రవిబాబు, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, అంబడిపూడి గ్రామ సర్పంచి ఎం కుసుమకుమారి, మండల జేసిఎస్ ఇన్చార్జి టి నరేష్, మండల కో ఆప్షన్ సభ్యులు శ్రీనువలీ, దివ్య రామాంజనేయులు, సర్పంచులు ధూళిపాళ్ల బులిరామయ్య, జూపల్లి రాఘవరావు, పసల అంజలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలికను కొట్టిన కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-దరిశి

క్రైమ్ కాలమ్

దరిశి పట్టణం లోని లంకోజపల్లి రోడ్‌లో బాలికను కొట్టిన కేసులో నిందితుడు పెద్దిశెట్టి సాయిరాం అలియాస్ వెంకట ప్రభుశేష సాయిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. లంకోజనపల్లి రోడ్‌లో నివాసం ఉంటున్న గోవిందమ్మ అనే మహిళ వద్దకు సాయిరాం తరచుగా వస్తుంటాడు. తమ ఇంటికి రావద్దని మైనరు బాలిక చెప్పినప్పటికీ సాయిరాం వినకుండా వస్తున్నాడు. బాలిక మందలించడంతో అడ్డు తొలగించు కోవాలనే ఉద్దేశంతో శుక్రవారం తెల్లవారుజామున నిద్రపోతున్న బాలిక ప్రసన్నను ఇనుపరాడ్‌తో విచక్షరహితంగా కొట్టాడు. బాలిక చనిపోయిందని భావించి పారిపోయాడు. ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ కేసును ఎస్‌పి ఆదేశాల మేరకు డిఎస్‌పి అశోక్‌వర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో సిఐ రామకోటయ్య ఆధ్వర్యంలో నిందితుడిని 30 గంటల లోపే అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు..

ప్రజాశక్తి-గిద్దలూరు

తప్పిపోయిన బాలుడిని వారి తల్లిదండ్రులకు గిద్దలూరు పోలీసులు శనివారం అప్పగించారు. ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓబుళాపురం తండాకు చెందిన ఇస్లావత్ భారత్ నాయక్(12)ను అతని తల్లిదండ్రులు పట్టణంలోని కోర్ట్ దగ్గరలోని రెసిడెన్సియల్ కళాశాలలో చేర్చడానికి శనివారం తీసుకువచ్చారు. అయితే తల్లిదండ్రులకు మూత్ర విసర్జనకు అని చెప్పి బయటకు వెళ్లిన భారత్ నాయక్ ఎంతసేపటికి కళాశాలకు రాకపోయేసరికి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు కళాశాల దగ్గరలోని ప్రాంతాలను పరిశీలించగా కళాశాల సమీపంలోని ఒక రేకుల షెడ్డు వద్ద కూర్చొని ఉండటం గమనించారు. అక్కడి నుంచి బాలుడిని తీసుకువచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడిని అప్పగించిన పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

బైక్ అదుపు తప్పి బావిని ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ కొండ్రకొండ వెంకటేశ్వర్లు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. ఇంకొల్లు మండలం సూదివారిపాలెం ఎస్సీ కాలానికి చెందిన శీలం రాజాబాబు మార్టూరులో తన పనులు ముగించుకొని తిరిగి తమ గ్రామం వెళుతున్నాడు. ఈ క్రమంలో ద్రోణాదుల గ్రామంలో బోసు బొమ్మ సెంటర్ మూల మలుపులో బైక్ అదుపు తప్పడంతో సమీపంలోని బావి గోడను ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతుడి బంధువులకు సమాచారం అందించారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-కొండపి: పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి జూదరులను అరెస్టు చేశారు. కొండపి మండలం తాటాకులపాలెం గ్రామ పొలాల్లో ఈ సంఘటన జరిగింది. తాటాకులపాలెం గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చిందని సిఐ వై పాండురంగారావు తెలిపారు. వెంటనే ఆ ప్రదేశానికి పోలీసు సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.24,400 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొండపి ఎస్ఐ వైవి రమణయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి: కలెక్టర్

ప్రజాశక్తి-అద్దంకి

ప్రభుత్వం అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1,2 వార్డుల పరిధిలోని 1వ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి మొత్తం 371 సర్వీసులను అందుబాటులో ఉంచి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వీసులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లను పరిశీలించి ఏర్పాటు చేసిన అధికారులను అభినందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరువ చేయాలని, ఆ పథకాలు సక్రమంగా అమలు అవుతున్నాయా లేదా అని తెలుసుకొని ఒకవేళ అర్హత ఉంటే పథకం అందకపోతే వెంటనే లబ్ధి చేకూరేలా అధికారులు చర్యలు తీసుకునే విధంగా ఇంటింటికీ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల రోజుల పాటు అధికారులు, కన్వీనర్‌లు ఇంటింటికీ తిరుగుతూ వారికి



లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న కలెక్టర్

అందుతున్న పథకాలను తెలుసుకొని ఇంకా ఏమైనా సమస్యలుంటే వాటిపై రిజిస్టర్ చేసి వచ్చే ఆగస్ట్ నెల ఇంటి వద్దకే వెళ్లి సమస్యను పరష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తారని, మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం ఇన్‌కమ్ సర్టిఫికేట్, కాస్ట్ సర్టిఫికేట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్‌డిఓ సరోజిని, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పిడి నాయక్, రాష్ట్ర శాప్ నెట్‌వర్క్ చైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి కృష్ణచైతన్య, చైర్‌పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, వైసిపి పట్టణ, మండల అధ్యక్షులు, కన్వీనర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు, మెప్మా మేనేజర్ ఫణి కుమారి, ఆర్‌పిలు, డ్వాక్రా మహిళలు, లబ్ధిదారులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జగనన్న సురక్ష క్యాంపులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. శనివారం మేదరమెట్లలో పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ ఇంతవరకు అర్హులై లబ్ధి పొందని వారు ఎవరైనా ఉన్నట్లయితే వారిని గుర్తించి వెంటనే ధవీకరణ పత్రాలను అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఈ సమావేశంలో అర్హులైనటువంటి వారికి ధృవపత్రాలను అందజేయడం జరిగిందని అన్నారు. కనుక ప్రతి ఒక్కరూ అర్హులైన వారు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరోజినీదేవి, డ్వామా పిడి శంకర నాయక్, మండల అధ్యక్షురాలు సాదినేని ప్రసన్నకుమారి, మండల అభివృద్ధి అధికారి సురేష్‌బాబు, ఎంఆర్‌ఓ సుశీలతో పాటు సచివాలయ, మరియు పంచాయతీ సిబ్బంది, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొరటాల సత్యనారాయణకు నివాళి

ప్రజాశక్తి-రేపల్లె

సీపీఎం అగ్రనాయకులు, రేపల్లె నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ 17 వర్ధంతి సభ స్థానిక రేపల్లె సీపీఎం కార్యాలయంలో కొరటాల మీటింగ్ హాల్లో జరిగింది. ముందుగా సీపీఎం సీనియర్ నాయకులు బిఎల్‌కె ప్రసాద్ కొరటాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉద్యమాల్లో పాల్గొన్న నేత కొరటాల సత్యనారాయణ రేపల్లె డివిజన్ సీపీఎం నాయకులుగా, కేంద్ర కమిటీ సభ్యులుగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా అంచెలంచెలుగా ఎదిగిన ప్రజా నాయకుడని అన్నారు. రేపల్లె ఏరియాలో చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం అలుపెరగని కృషి చేశారు. చేనేత కార్మికులు కొరటాలను తమ వాడిగా చెప్పుకున్నారంటే వారి సమస్యలపై ఆయన చేసిన కృషి అర్థం చేసుకోవచ్చని అన్నారు. లంక భూముల సమస్యపై నిరంతరం పోరాటాలు నడిపి పేద ప్రజలను సొసైటీలుగా ఏర్పాటు చేసి భూస్వాముల అధీనంలో లంక భూములను పేదలు సాగుచేసుకునేందుకు అనేక పోరాటాల ద్వారా సాధ్యం చేశారు. గుంటూరు జిల్లాలో రైతాంగ ఉద్యమ నాయకులుగా పేద రైతుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారు. నాగార్జునసాగర్ నిర్మాణానికై కమ్యూనిస్టు పార్టీలోని ఇతర నాయుకలతో కలసి పనుచేశారు. రేపల్లె



కొరటాలకు నివాళి అర్పిస్తున్న సిపిఎం శ్రేణులు

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1962, 1978లలో రెండుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రతినిధిగా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై అనర్గళంగా మాట్లాడేవారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం, ప్రజా సంఘాలు నేతలు కె ఆశీర్వాదం, జి దానియేలు, డి శ్రీనివాసరావు, యూ రామకృష్ణ, ఆగస్టిన్, వై నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పత్రికా రంగంలో ప్రజాశక్తి ప్రత్యేకం

డాక్టర్స్ డే ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ఐఎంఎ వైద్యులు

ప్రజాశక్తి-చీరాల

పత్రిక రంగంలో ప్రజాశక్తి దినపత్రిక ప్రత్యేకమని, ప్రజల సమస్యలపై వాస్తవాలను వెలికితీస్తూ ప్రజలను చైతన్యవంతులుగా చేస్తూన్న ప్రజాశక్తి దినపత్రిక పనితీరు అభినందనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు అన్నారు. శనివారం వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఐఎంఎ హాలులో వైద్యుల దినోత్సవ వేడుకలు ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీదేవి డాక్టర్ పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా మాజీ ముఖ్యమంత్రి సీనియర్ వైద్యులు బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఐఎంఎ వైద్యులు నివాళు లర్పించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఐఎంఎ వైద్యులందరూ ఐక్యంగా ఉంటూ వైద్యుల సమస్యల పరిష్కారానికి యత్నిషి చేయాలని అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా మండలంలోని తోటవారిపాలెం గ్రామాన్ని ఐఎంఎ దత్తత తీసుకొని ఆరోగ్యపరంగా అన్ని విధాలుగా గ్రామానికి అండగా ఉంటున్నట్లు ఐఎంఎ వైద్యులు



ప్రజాశక్తి వైద్యుల దినోత్సవ సంచికను ఆవిష్కరిస్తున్న ఐఎంఎ వైద్యులు



కేక్ కట్ చేస్తున్న ఐఎంఎ వైద్యులు

తెలిపారు.త్వరలోనే ఆ గ్రామానికి వచ్చి పూర్తి వివరాలు తెలియజేస్తామని తోటవారిపాలెం వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ పి శ్రీకాంత్, సీనియర్ వైద్యులు డాక్టర్ ఉమామోహన్, డాక్టర్ రమేష్ డాక్టర్ రామయిఔష్ణ హనుమాన్, డాక్టర్ నిరుపమ, డాక్టర్ పోలవరపు వెంకటప్రసాద్, డాక్టర్ వెంకట్రావు, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ ప్రీతి, డాక్టర్ నారాయణ రెడ్డి, డాక్టర్ విజయకుమార్, ప్రజాశక్తి చీరాల డివిజన్ ఇంచార్జ్ కె సురేష్, చీరాల విలేకరి బెజ్జం మణికుమార్, ఐఎంఎ వైద్యులు పాల్గొన్నారు.



వైద్యులను సన్మానించిన దృశ్యం

వైద్యులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యులు మానస, ఆనంద్ మోహన్‌రావు, విన్నీల చౌదరి, జగదీష్‌బాబులను సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైద్యులు కనిపించని దేవుళ్లని, వాళ్లు పునర్జన్మ పోస్తారని అటువంటి దేవుళ్లను మనం సన్మానించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వైద్యులు సేవలు గురించి ఎంత పొగిడినా తక్కువే అని పేర్కొన్నారు. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించనందుకు సిబ్బంది అందరికీ వైద్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రంజితకుమారి, ఎంపీహెచ్ఎస్ నాగేశ్వరరావు, బాలకోటయ్య, పద్మావతి, సీతమ్మ, ఏఎన్ఎంలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండలంలోని మేదరమెట్ల గ్రామంలో కొత్తగా నిర్మించిన ఎర్రం చిన్న పోలిరెడ్డి ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా శనివారం పర్యవేక్షించి అక్కడి సదుపాయాలను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఇక నుంచి నూతనంగా నిర్మించిన భవనంలోనే వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మందుల శాలలను పరిశీలించి, వచ్చే రోగుల ఎడల జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈయన వెంట వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

జగనన్న సురక్ష పథకంతో లబ్ధి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని ప్రతి ఒక్కరికి జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని ఆరేపల్లి, కుంచాలవారిపాలెం గ్రామాల్లో నిర్వహించారు. ఆరేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పలు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ మాట్లాడుతూ వివిధ కారణాల చేత గతంలో మంజూరు కానీ అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరమైన పత్రాలను జరిగిన స్వరాభిషేకం ద్వారా ప్రజలందరూ పొందాలని కోరారు. మండల పరిషత్ అధ్యక్షులు రత్న ప్రసాద్, తహసిల్దార్ బి వెంకటేశ్వర్లు, మండల వైయస్సార్సీపి కన్వీనర్ పైన ఏడుకొండల రెడ్డి గ్రామ సర్పంచ్ మొగిలిపువ్వు కోటేశ్వరరావు, బండారు రామారావు పాల్గొన్నారు.

బియ్యం బస్తాల పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

సమాజ సేవలో వాకర్ అసోసియేషన్ మందంజలో ఉంటుందని ఆ దిశగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి చైతన్య మనోవికాస పునరావాస కేంద్రానికి, నవాబుపేట పాండురంగ వృద్ధాశ్రమం 75 కేజీల బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, సుభాషిణి, గుర్రం బధిరి, డేగల తిరుపతిరావు, చింతా రమేష్, జివై ప్రసాద్, జాలాది కష్ణ, పి జగన్మోహనరావు, పూర్ణచంద్రరావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-చీరాల

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక రోటరీ కమిటీ హాల్‌లో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, రోటరీ సామాజిక భవనంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవంలో చీరాల స్టేట్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ వి రామానాయుడు చేత బ్లడ్ డొనేషన్ క్యాంప్ శిబిరాన్ని ప్రారంభించామన్నారు.



సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

ఎంపిపి మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

సమస్యల సత్వర పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు ఎంపిపి మల్లి కార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని చింతయగారి పాలెంలో ఏర్పాటుచేసిన సురక్ష సభలో ఆయన మాట్లా డారు. ఈ సందర్భంగా 1015 సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అజిత, తహశీల్దార్ మురళి, ఇఒఆర్‌డి, ఏవో, సర్పంచ్ పాల్గొన్నారు.



డాక్టర్ జవహర్‌ను సత్కరిస్తున్న నాయకులు

డాక్టర్ జవహర్‌కు సత్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలో డాక్టర్స్‌డే కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక జవహర్ నర్సింగ్‌హోంలో జెవివి, యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్‌ను, డాక్టర్ బి లక్ష్మిశారదను ఘనంగా సత్కరించారు. ఆసుపత్రిలో స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలువాది రమేష్, బి.ఆంజనేయులు, పి.దేవదాసు, ఎస్‌కె.శిలార్, వీరారెడ్డి, యూటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె అక్బర్, చలువాది శ్రీను, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, నాయకులు పి.భాస్కర్, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. చీమకుర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వైద్యులను సత్కరించారు. డాక్టర్ అరుణ్, డాక్టర్ చైతన్యశ్రవంతి, డాక్టర్ వెంకటేశ్వరెడ్డి, డాక్టర్ శాలిని, డాక్టర్ ప్రతిమలను సత్కరించారు. ఆర్‌ఎంపి వైద్యులకు మెడికల్ కిట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చలువాది బదరినారాయణ, నూతన అధ్యక్షులు నూనె హేమసుందరరావు, కార్యదర్శి చలువాదిరమేష్, పి.వెంకటసుబ్బారావు, ఎస్.అంజిరెడ్డి పాల్గొన్నారు.

పథకాల సేవలందించేందుకే 'సురక్ష'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రభుత్వం సంక్షేమం, అభివద్ధి రెండు కళ్లుగా భావించి కుల, మత, ప్రాంతీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాల సేవలందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమం అని తహశీల్దార్ కె రవీంద్రారెడ్డి తెలిపారు. శనివారం మిల్లంపల్లి పంచాయితీ పరిధిలోని మురారిపల్లి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సర్పంచ్ ఏకుల జయమ్మ ముసలారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రత్యేక అధికారి మర్ధన్ అలీ, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్ అర్హులైన కొందరికి 11 రకాల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ ఏకుల జయమ్మ ముసలారెడ్డి, ఈవోఆర్డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ వైద్యుడు రవీంద్రకు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జాతీయ వైద్యుల దినోత్సవం సంధర్భంగా యర్రగొండసాలెం సీనియర్ వైద్యులు డాక్టర్ మన్నె రవీంద్రకు ఘనంగా సన్మానించారు. గత 40 సంవత్సరాలుగా యర్రగొండపాలెంలో వైద్య సేవలు అందిస్తూ ఎందరికో ప్రాణదానం చేశారని కొనియాడారు. కేక్ కట్ చేశారు. పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తోటా మహేష్ నాయుడు, షేక్ ఇస్మాయిల్, షేక్ మస్తాన్‌వలి, షేక్ చిన్నవలి, కొత్తమాసు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు రాజకీయాలు చేస్తే ఉపేక్షించను

టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-వెలిగండ్ల

టిడిపిలో పదవులు పొంది పని చేయకుండా గ్రూపు రాజకీయాలు చేస్తున్నట్లయితే అట్టివారిని ఉపేక్షించలేదని, తక్షణమే పార్టీ నుంచి తొలగిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి హెచ్చరించారు. శనివారం కనిగిరి టీడీపీ కార్యాలయంలో వెలిగండ్ల టిడిపి నాయకులు, కార్యకర్తలతో విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్ష, కార్యదర్సులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి,గోనాప్రతాప్, సీనియర్ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, టీడీపీ జిల్లా అధికారప్రతినిధి గవదగట్ల హరికష్ణ, ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, బొప్పారాజు లక్ష్మీ నారాయణ, నియోజకవర్గం రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాలరెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు కర్ణాటి భాస్కరరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

పాత్రికేయులకు స్ఫూర్తి 'ఓరుగంటి రమణయ్య'

ప్రజాశక్తి-మార్కాపురం

కీర్తిశేషులు ఓరుగంటి రమణయ్య సుదీర్ఘ కాలంగా పాత్రి కేయ వృత్తిలో కొనసాగారని, మార్కాపురం ప్రాంత వాసులకు అప్పట్లో అండగా నిలిచారని పలువురు ప్రముఖులు కొని యాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ ఆయన ముందు న్నారని గుర్తు చేశారు. ఓరుగంటి రమణయ్య 106వ జయంతి వేడుకలు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వ హించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొండపాటి మోహన్‌రెడ్డి అధ్య క్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుందురు నాగా ర్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, సిపిఐ ఏరి యా కార్యదర్శి అందె నాసరయ్య, ఐజెయు నాయకులు ఎన్‌వి రమణ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్ ఆవరణలోని రమణయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెూమియో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు షేక్ నూరుద్దీన్‌ను సత్కరించారు.



పాత్రికేయుడు నూరుద్దీన్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: వరికూటి

ప్రజాశక్తి-జరుగుమల్లి

అర్హత వున్నా వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి కూడా జగనన్న సురక్ష ద్వారా సమస్యలు పరిష్కరించనున్నట్లు కొండపి నియోజకవర్గ వైసీపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని వావిలేటిపాడు, తూమాడు గ్రామాలలో జగనన్న సురక్ష పథకంలో అర్హులైన లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను శనివారం అశోక్‌బాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె.జలజాక్షి, తహశీల్‌దార్ యస్.ఉషారాణి, మండల జెసియస్ ఇన్‌చార్జి తాటికొండ రామచంద్రరావు, తూమాడు సర్పంచి వాకా విజయలక్ష్మి, కనపర్తి శేషారెడ్డి, వావిలేటిపాడు సర్పంచి పాలేటి వెంకటరత్నం పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న వరికూటి

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రత్యేక అధికారి ఉదయ్‌కుమార్

ప్రజాశక్తి-పొదిలి

జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని జిల్లా టెక్స్‌టైల్ అండ్ హ్యాండ్ లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి బి. ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పాముల పాడు సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. సర్పంచ్ పేరం చంద్రమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎండిఓ పి శ్రీకృష్ణ, ఎమ్మా ర్వో ఆశోక్‌కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, మం డల సచివాలయాల కన్వీనర్ పేరం సుభాష్ చంద్రబోస్, జిల్లా ఆహార సలహాసంఘం సభ్యులు కొండ్రగుంట సుబ్బారావు, మాదాలవారిపాలెం సొసైటీ ఛైర్మన్ కొత్తపులి బ్రహ్మారెడ్డి, సచివాలయం కన్వీనర్ కోదండరామిరెడ్డి పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న దృశ్యం

మెడికల్ హబ్ స్థల పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెడికల్ హబ్ ఏర్పాటుకు సంబంధించి ఒంగోలు మం డలం ముక్తినూతల పాడు గ్రామ పరిధిలో మూడు ఎకరాల స్థలాన్ని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పరిశీలించారు. అధికారులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో విశ్వేశ్వరరావు, తహశీల్దార్ మురళి ఉన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

బిఎంసి ఆశయాల సాధనకు కృషి

ప్రజాశక్తి-పామూరు

మాజీ జడ్‌పిటిసి కీర్తిశేషులు బొల్లా మాల్యాద్రిచౌదరి ఆశయాల సాధణ కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని కనిగిరి మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం బొల్లా మాల్యాద్రి చౌదరి 61వ జయంతి సందర్భంగా శేషమహాల్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం సుందరయ్య భవనం సెంటర్‌లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణి చేసి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉన్న రోగులకు పండ్లు, భోజనాలు ఏర్పాటు చేసిన బిఎంసి కుమారుడు బొల్లా నరసింహారావును ఉగ్ర అభినందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రహంతుల్లా, పాలపర్తి వెంకటేశ్వర్లు, రామారావు, అమీర్‌బాబు, వీరబాబు, ఎం. రమణయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-పొదిలి

జగనన్న సురక్షతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని కంబాలపాడు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటికే మార్కాపురం డిఎల్‌పిఓ గుంటగాని నాగేశ్వరరావు, నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్‌లతో కలసి సురక్ష పథకంపై జరిగిన కార్యక్రమాన్ని వివరించారు. కార్యక్రమంలో మార్కాపురం డిఎల్పిఓ గుంట గాని నాగేశ్వరరావు, పొదిలి నగర పంచాయతీ కమిషనర్ డేనియల్ జోసఫ్, మాజీ ఎంపిపి కొవెలకుంట్ల నరసింహారావు, వైసీపీ నాయకులు గొల్లమారి చెన్నారెడ్డి, పొదిలి మండల, నగర పంచాయతీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, ఎస్.కె నూర్జహాన్ బేగం పాల్గొన్నారు.

రాంబాబు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-పొదిలి

పోస్టల్ శాఖలో సుధీర్ఘ కాలం సేవలందించిన రాంబాబు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం మండలంలోని సూదనగుంట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా పదవి విరమణ చేయుచున్న కసిరెడ్డి వెంకట రాంబాబు గారి సన్మాన సభ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికారులు ఎన్ శ్రీనివాసులు మేల్ ఓవర్ సీల్ ఎన్ శ్రీనివాసులు, ఎన్‌ఎఫ్‌పిఇ ఇడిఎస్ అధ్యక్షులు బివి రమణయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

జగనన్న సురక్ష పథకంలో భాగంగా హనుమంతునిపాడు మండలం ముప్పలపాడు సచివాలయం పరిధిలో శనివారం ఇన్‌చార్జి ఎంపిడిఓ జివి.కష్ణారావు అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ మద్ది తిరపతయ్య, మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, కొటికల లింగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్త రుగ్మతతో ప్రమాదం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వారసత్వంగా వచ్చే రక్త రుగ్మతతో ప్రమాదమని జిల్లా క్షయ, కుష్టు నియంత్రణాధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వెంకటాద్రిపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాశికుంట తాండా సచివాలయం పరిధిలో జాతీయ సికిల్ సెల్ అనిమియా నిర్మూళన ఉద్యమ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటా నాయక్, డాక్టర్ సయ్యద్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పిసిహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఈ నెల 14, 15, 16 తేదీల్లో మార్కాపురం పట్టణంలో నిర్వహించే సిపిఎం ప్రకాశం జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి డి సోమయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు డీకేఎం రఫీ, పి.రూబెన్, జవాజి రాజు, ఎస్.కె నన్నేసా, నాగరాజు పాల్గొన్నారు.

భూసర్వే వేగవంతం: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండలంలో భూ సర్వే వేగవంతం చేయాలని కనిగిరి ఆర్‌డిఒ టి.అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ నాగులమీరా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లియాఖత్‌కు 'జూపూడి' పరామర్శ

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ లియాఖత్‌ను శనివారం రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు వైసీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌రావు పరామర్శించారు. ఇటీవల కాలంలో లియాకత్ మోకాలు ఆపరేషన్ చేయడంతో ఆయన శింగరాయకొండలోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జూపూడి ప్రభాకర్‌రావు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వీరి వెంట షేక్.ఇస్మాయిల్, శీలం రాము, చుక్కా కిరణ్‌కుమార్, బొక్కిసం ఉపేంద్రచౌదరి, పొడపాటి అరుణ, రాపూరి ప్రభావతి, షేక్.నాసిర్, చొప్పరవెంకన్న తదితరులు ఉన్నారు.



ధృవీకరణపత్రాలు అందిస్తున్న సబ్ కలెక్టర్ మాధవన్

అందరికీ అండగా 'జగనన్న సురక్ష'

మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్

ప్రజాశక్తి-మార్కాపురం

అర్హత కలిగిన వారు ఏదొక సాంకేతిక లోపంతో సంక్షేమ పథకానికీ, ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందే ధృవపత్రాలకు దూరం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరికీ అండగా ఉండేలా 'జగనన్న సురక్ష' పథకాన్ని తీసుకురావడం జరిగిందని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ చెప్పారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కోనేటి వీధిలో 1వ సచివాలయంలో జగనన్న సురక్ష పథకాన్ని సబ్ కలెక్టర్ సేతు మాధవన్ శనివారం ప్రారంభించగా జగనన్న సురక్ష కమిటీ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, జెసిఎస్ పత్తి రవిచంద్ర, 4వ వార్డు కౌఇన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, 1వ వార్డు కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలత రామక్రతిష్ణారెడ్డి తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు తాడిపత్రి చెన్నారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ షేక్ సుభానీ, మేనేజర్ సిహెచ్ శ్రీనిసవాసన్, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మండలంలోని గుడిపాటిపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సింగిల్‌గా మాజీ అధ్యక్షుడు మరియు జెసిఎస్ కన్వీనర్ వల్ల సుబ్రహ్మణ్యం శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అర్జున్‌నాయక్, ఎంపిడిఒ తాతపూడి సుకుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం, ఎంపిటిసి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'సురక్ష'ను ప్రజలందరూ వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ప్రజాశక్తి-దరిశి

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. శనివారం దరిశి సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి కమిషనర్ వై.మహేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మద్దిశెట్టి శ్రీధర్, తహశీల్దారు వెంకటేశ్వర్లు, మున్సిపల్ డిఇ అబ్దుల్ రహీమ్, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, 2వ వార్డు కౌన్సిలరు విసిరెడ్డి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు స్ధానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. శనివారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

మండలంలోని జముకులదిన్నె గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన సిసిరోడ్డును ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామ సర్పంచ్ మర్రి సత్యనారాయణ గృహప్రవేశానికి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ హాజరయ్యారు. కార్యక్రమంలో మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలి

శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

అధికారులు నిష్పక్షపాతంగా పనిచేసే మంచి గుర్తింపు తీసుకురావాలని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర వసతిగహంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో అధికారులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడి ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి మాధురి, ఎంపీపీ మోరబోయిన మురళీకష్ణ, సర్పంచి సిగినం లక్ష్మీతిరుపతమ్మ, తహశీల్దార్ బిఆర్ఎల్‌వి.ప్రసాద్, డిఎల్‌పిఒ జి.నాగేశ్వరరావు, ఎంపిడిఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, సచివాలయ కన్వీనర్ ఎస్.పెద్దవెంకటరెడ్డి, విఆర్ఒ రఘురామయ్య, పంచాయతీ కార్యదర్శి కె.రాజకుమారి పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని పేదవారికి జగనన్న సురక్ష పథకంతో లబ్ధి చేకూరనున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని బోడపాడు గ్రామంలో శనివారం జగనన్న



మాట్లాడుతున్న శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి

సురక్ష పథకంలో భాగంగా అధికారులు నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే, ఎంపీపీ, సర్పంచ్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ, సర్పంచ్ ముక్కమల్ల రమణారెడ్డి, జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి నారాయణరెడ్డి, తహాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ క్రాంతి పథం ఏపీఎం రమేష్ బాబు, మండల విస్తర్ణధికారి రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, బొగ్గు సుబ్బారెడ్డి, ఎం.జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

ప్రజాశక్తి-గిద్దలూరు

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గోనా చెన్నకేశవులు, నియోజకవర్గ అధ్యక్షులు గుర్రం దానియేలు, పార్లమెంట్ ఎస్సి నాయకులు యామా సంజయ్, ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు పానుగంటి ఇజ్రాయేలు పాల్గొన్నారు.

'సురక్ష'లో వాలంటీర్లదే కీలకపాత్ర

ప్రజాశక్తి-దరిశి

జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి సర్వే చేయించి.. అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం వల్లే ధృవీకరణపత్రాలు అందజేయడంలో కీలకపాత్ర పోషించడం సాధ్యమైందని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి అన్నారు. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం తాళ్ళూరు 1 సచివాలయ పరిధిలో ప్రత్యేక అధికారిగా ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలు అందించారు. కార్యక్రమంలో తాళ్ళూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, వైస్‌ఎంపిపి ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, డిటి ఇమ్మానియేలు, ఇఒఆర్‌డి ఎస్ రాజు, ఎఇ ప్రసాదరావు, తాళ్ళూరు సర్పంచ్ చార్లెస్ సర్జన్, పంచాయితీ కార్యదర్శి లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

సిఎస్‌పురం రూరల్: మండలంలోని పెద్దగోగులపల్లి, ఆర్వేపల్లి సచివాలయాలలో శనివారం జగనన్న సురక్ష పథకంపై అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. అర్హులుగా గుర్తించిన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, ఎంపీడీవో ఈశ్వరమ్మ, తహసిల్దార్ నాగులు మీరా, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య పాల్గొన్నారు.

పిసిపల్లి: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం తలకుంటపాడు, ముద్దపాడులో క్యాంపులు నిర్వహించారు. 800పైగా ధృవీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, తహశీల్దార్, టీమ్ మెంబర్లు, ఎంపిపి, అత్యాల జఫన్యా, సర్పంచ్ మూలే అరుణ, ఎంపీటీసీ ములే సీత, మండల సచివాలయ కన్వీనర్ సుదర్శన్, పిఎసిఎస్ చైర్మన్ జయరాంరెడ్డి పాల్గొన్నారు.



ప్రచార పత్రాలను అందజేస్తున్న ఉగ్ర

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్, కాశిరెడ్డికాలనీ, టకారిపాలెంలో శనివారం ఉదయం భవిష్యత్‌కు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి, శ్రీను, ఫిరోజ్, ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డు నిర్మాణానికి అనుమతులు

డిఇ శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపూడి

పుణ్యక్షేత్రాలలో ఒకటైన పృథులగిరి శ్రీలక్ష్మీనృశింహ స్వామి కొండ మీదకు ఘాట్‌రోడ్డును నిర్మించేందుకు అనుమతులు రావడం హర్షనీయమని పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ సి.శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పృథులగిరి శ్రీలక్ష్మీనృశింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఘాట్‌రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేసేందుకు వచ్చామన్నారు. దీనికై కృషి చేసిన ఎంపిపి వాకా వెంకటరెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం పంచాయితీ రాజ్ అధికారులు కొండ పై నుండి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఎఇ రాజు, దేవాలయ పాలకమండలి చైర్మన్ కుప్పం కొల్లారావు, బిఎల్ఎన్ శాస్త్రి, మండల నాయకులు ఇనుకొల్లు సుబ్బారెడ్డి, తూగుట్ల నరసారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, పల్లకి బసిరెడ్డి, ఇనుకొల్లు వెంకటేశ్వరరెడ్డి, వాకా వెంకటేశ్వరరెడ్డి, ఐ సుబ్బారెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి, కొంద్రు ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

సంఘీభావ నిధి సేకరణ

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పోలవరం పొలికేక పేరుతో సిపిఎం చేపడుతున్న పాదయాత్రకు సంఘీభావంగా శనివారం మండలంలోని ముండ్లపాడు, ఉప్పలపాడు గ్రామాలలో పాదయాత్ర సంఘీభావ నిధిని సేకరించారు. ఈ పాదయాత్ర విజయవంతం కోసం సంఘీభావ నిధి సేకరిస్తున్నట్లు తెలిపారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జయంపు బాలగురవయ్య పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యతో విజ్ఞానం

ప్రజాశక్తి-కనిగిరి

విలువలతో కూడిన విద్యతో విద్యార్థులకు విజ్ఞానం సొంతమవుతుందని చిన్నపిల్లల వైద్యనిపుణులు ఎస్.సుబ్బారెడ్డి, ఆర్కిడ్స్ స్కూల్ అధినేత సైకాలజిస్ట్ ఎం.పి.జానకిరామ్ తెలియజేశారు. కనిగిరి పట్టణంలోని సుభాష్‌రోడ్‌లో కేటిసి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన కేటిసి ప్లే స్కూల్‌ను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కెటిసి అధ్యాపక బృందం రాంగోపాల్, హరినారాయణరెడ్డి, వెంకటస్వామి, శిరీషా, అకాలమ్మ, రాజేశ్వరి, పద్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కొండపి

నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. శనివారం నాడు మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు గోగినేని వెంకటేశ్వర్లు, గొట్టిపాటి మురళి పాల్గొన్నారు.

చోడవరంలో 'సురక్ష'

మండలంలోని చోడవరం సచివాయంలో ఎంపిడివో రమణమూర్తి ఆద్వర్యంలో, నెన్నూరుపాడు సచివాలయంలో తహశీల్దారు పి.సింగారావు ఆద్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. చోడవరం సచివాలయంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ సురక్షను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టంగుటూరు: సచివాలయాల ద్వారా ఎలాంటి రుసుము చార్జీలు లేకుండా 11 రకాల సేవలను ఉచితంగా అందజేయడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశమని కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని సూరారెడ్డిపాలెం, వల్లూరు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వల్లూరు పద్మ, స్పెషల్ ఆఫీసర్ బి నారద ముని, ఎంపీడీఓ పి రత్నజ్యోతి, తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ జె శ్రీనాథ్ పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ కేశవులుకి జనార్ధన్ నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ పర్రె కేశవులు గుండెపోటుతో మృతి చెందారు. కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, తదితరులు కేశవులు భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. అనంతరం కేశవులు అంత్యక్రియలు శనివారం నాయుడుపాలెంలో నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో తూర్పునాయుడుపాలెం ఉపసర్పంచ్ డాలు వెంకట్రావు ఉన్నారు.

బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని స్థానిక డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల నందు కిమ్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో 270 మంది బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి తెలిపారు. శనివారం నాడు పాఠశాలలో కిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మేరీ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ● పలుచోట్ల జగనన్న సురక్ష కార్యక్రమాలు

ప్రజాశక్తి-రేపల్లె

సంక్షేమ పథకాల అమలులో పార్టీ, కులం, మతం, ప్రాంతం చూడకుండా.. అర్హతే ప్రామాణికంగా ఉందని సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. వేమూరు మండలం పెనుమరు సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దాదాపు 2.16 లక్షల మంది వాలంటీర్లు, 1.5 లక్షల మంది సచివాలయ సిబ్బంది మండల అధికారులు, జిల్లా అధికారులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. 'జగనన్న సురక్ష పథకాన్ని జులై నెలలో ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశం.. ఈ నెలలోనే విద్యార్థులు కళాశాలలకు వెళ్తారు కాబట్టి వారికి కావాల్సిన సర్టిఫికెట్లను ముందుగానే ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతోపాటు సంక్షేమ పథకాలు కూడా ఆగస్టు నుంచే పథకాల క్యాలెండర్ అమలవుతుందని తెలిపారు. అందుకని ఈ నెలలో పథకాలకు లింక్ చేయాల్సిన సర్టిఫికెట్లను ప్రభుత్వం అందిస్తోంది" అని మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. వాలంటీర్లు జూన్ 24వ తేదీనే ఇంటింటికీ వెళ్లి క్యాంపుల సమాచారాన్ని తెలియజేయడంతో పాటు ఆయా కుటుంబాల నుంచి వ్యక్తిగత వినతులను సేకరించి జగనన్న సురక్ష యాప్‌లో నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ సుమతి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లుముందు ఏడుకొండలు, కొడిపర్రు సర్పంచ్ పిల్లి సామ్రాజ్యం, కార్యదర్శి నందిపాటి శ్రీనివాసరావు, చావలి సువర్ణ బాబు, మహిళా పోలీస్ డి లావణ్య, బి ఈశ్వర్ కుమార్, జే ప్రసన్న, జల్లి చిరంజీవి, హరిబాబు నాయక్, గ్రామస్తులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వేటపాలెం: జగనన్న సురక్ష కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఈపురిపాలెం, అక్కాయ్యపాలెం, చల్లారెడ్డిపాలెం పంచాయతీలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అక్కాయపాలెంలో 119 ఆదాయం, 190 కుల, 25 రైస్, 15 ఆధార్ కార్డులు ఎమ్మెల్యే చేతుల గుండా లబ్ధిదారులకు అందించారు. చల్లారెడ్డిపాలెంలో ఆదాయ పత్రాలు 66, కులం-73, రైస్ కార్డులు-7, ఆధార్ కార్డులు 104 అప్లయ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల ప్రత్యేకాధికారి రాజదెబోరా, ఫిషరీష్ ఏడి కృష్ణకిషోర్, ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మ, తహశీల్దార్ యు అశోక్‌వర్ధన్, డిప్యూటీ తహశీల్దార్ జి మహేశ్వరి, ఇఒఆర్‌డి సజ్జా శ్రీలక్ష్మి, ఏపియం బి శ్రీనివాసరావు, ఎపిఓ వి సుధారాణి, అక్కాయపాలెం స్పెషల్ ఆఫీసర్ ఐ కాశీవిశ్వనాథం, ఎఫ్‌డిఓ రాజ్‌కుమార్, సెక్రెటరీలు కొమ్మనబోయిన శివలీల, పర్నం పూర్ణకుమారి, చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, నాయకులు పల్లపోలు శ్రీనివాసరావు, జంగిలి రమారావు పాల్గొన్నారు.

కర్లపాలెం: సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అర్హత ఉండి పొరపాటు ఎక్కడైనా మిగిలిపోయిన అర్హులను కూడా తలుపుతట్టి మరీ మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష అని మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి తెలిపారు. శనివారం కర్లపాలెం మండలం దిండువారిపాలెం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వమే ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు ప్రజాప్రతినిధులు గృహసారథులందరూ నేరుగా లబ్ధిదారుల దగ్గరికి వెళ్లడమే జగన్న సురక్ష కార్యక్రమం అన్నారు. వివిధ రకాల సర్టిఫికెట్లు జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు జారీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పులుగు గోవిందమ్మ, ఎంపిటిసి అక్కల వాణి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొంతి బోయిన సీతారామిరెడ్డి, తహసీల్దార్ కేశవ నారాయణరావు, ఈఓపిఆర్డీ ఎలీషాబాబు తదితరులు ఉన్నారు.

కారంచేడు: మండలంలోని తిమిడితపాడు, ఆదిపూడి గ్రామాలలో జగనన్న సురక్ష మొదటిరోజు కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిపూడిలో పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి మదన్‌మోహన్‌శెట్టి, కారంచేడు తహశీల్దార్ ఎస్ వెంకటరత్నం పాల్గొనగా తిమిడితపాడులో ఎంపీడీవో విజయలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు. ఈ రెండు గ్రామాల్లో స్థానిక వైసీపీ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ హాజరై ప్రజలు పెట్టుకున్న అర్జీలకు అర్జీదారులకు అనుమతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసు బాబు, స్థానిక పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు స్థానిక వైసిపి నాయకులు దండా చౌదరిబాబు, ఎర్రం లక్ష్మారెడ్డి, జగనన్న సురక్ష కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



పెనుమర్రులో పత్రాలు అందజేస్తున్న మంత్రి నాగార్జున

చుండూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష శిబిరం చుండూరు మండలం అంబేద్కర్ నగర్ గ్రామ సచివాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సురక్ష శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, ఆధార్ అప్డేట్, గ్రామ ప్రజలకు ఉన్న సమస్యలను మండల అధికారులు అందరూ అప్పటికప్పుడే పరిష్కరించారు. ఈ జగనన్న సురక్ష శిబిరానికి ఎమ్మార్వో బి కనకదుర్గ, అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ మేడికొండ భాస్కర్, చుండూరు మండలం ఎంపీపీ జాలాది రూబెన్, వీరారెడ్డి, పంచాయతీ సెక్రటరీ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంతమాగులూరు: సేవా రుసుం చెల్లించకుండానే జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో డాక్యుమెంట్స్, కుల, ఆదాయ, పలు రకాల సర్టిఫికెట్లు అప్డేట్‌తో సహా ప్రభుత్వ సేవలను అక్కడికక్కడే పొందవచ్చని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య తెలిపారు. శనివారం మండలంలోని మక్కెనవారిపాలెం, కామేపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల కౌలు రైతులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక్క రోజులోనే జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు కావలసిన సర్టిఫికెట్లు అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లక్ష్మీదేవి, తహశీల్దార్ టి ప్రశాంతి, మండల ప్రత్యేక అధికారి రాజేష్, మండల వైసీపీ పార్టీ కన్వీనర్ చింతా రామారావు, ఎంపీటీసీ మోదేపల్లి శ్రీనివాసరావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, దుద్దేల గాలెయ్య, వి ముసలారెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, పలువురు సర్పంచులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి అన్నారు. శనివారం చీరాల పట్టణం మరియు రూరల్ ప్రాంతాలలో పలుచోట్ల నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈపురుపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు నెల రోజుల కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల మండలం ఎంపిడిఒ నేతాజీ, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ సతార్, తహశీల్దారు జె ప్రభాకరరావు, చీరాల ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, బిట్రా శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు నలబోతుల రాజ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యులు ఆకురాతి పద్మవతి, పాలపర్తి నాగేశ్వరరావు, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, షేక్ నూర్, అండకొండ నారాయణ, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి బుర్ల సాంబశివరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, అంకాలరెడ్డి, పృథ్వి ధనుంజయ, గడ్డం శ్రీను, అక్కల శ్రీనివాస్‌రెడ్డి, మచ్చా సువార్త, కోటి రవి, తేళ్ల రాంబాబు, తేళ్ల మోషా, ఎపిఎం సుబ్బారావు, ఈఓ వెంకటేశ్వర్లు, సచివాలయం కన్వీనర్లు, జెసి ఎస్ మండల కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


దిండువారిపాలెంలో పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

మద్దిపాడు: ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు జగనన్న సురక్ష పథకం దోహదపడుతుందని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మండలంలోని లింగంగుంటలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకూ తిరిగి ప్రజలకు కావాల్సిన పౌర సేవలను గుర్తించి 11 రకాల సేవ పత్రాలను అందించాలని తెలియజేశారు. నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నగరం: ప్రతి పేదవాడి ఇంటికే ప్రభుత్వ సేవలు అందించేందుకు జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. శనివారం మండలపరిధిలోని ధూళిపూడి గ్రామంలో సురక్ష పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎటువంటి లంచాలు లేకుండా ప్రజల వద్దకే పాలన వంటి పథకాలు అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి వర్యులు జగనన్నకే సాధ్యమని అన్నారు. జూలై 1వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మండలంలో 17 గ్రామాలలో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామని, ఎటువంటి రుసుము లేకుండా ప్రజలకు అవసరమైన 9 రకాల సర్టిఫికెట్లను వెంటనే అందించేందుకు ఈ జగనన్న సురక్ష ప్రోగ్రామ్‌ను ప్రారంభించారని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు కావాల్సిన పత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీకృష్ణయ్య, జడ్పిటిసి నాగమణి, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, ఆంధ్రప్రదేశ్ శాప్ నెట్ చైర్మన్, వైసీపీ అద్దంకి నియోజకవర్గం ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని కల్లంవారిపాలెం, అలవలపాడు గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కళ్లం వారి పాలెంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ, జగనన్న ప్రవేశపెట్టే ప్రతి కార్యక్రమం అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధి చేకూరని నిజమైన అర్హులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈపాటికి అధికారులు, రాజకీయ నాయకులు, వాలంటీర్లు, గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరిగి విచారించి, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరా తీసి, వారి సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో 11 రకాల ఉచిత ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయని వెంకట సుబ్బారావు, గ్రామాల సర్పంచులు జకరయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నన్నేసాహెబ్, తహశీల్దారు పద్మావతి, ఎంపీడీవో రామాంజనేయులు, ఏపిఎం జ్యోతి ప్రసాద్, ఎపిఓ లక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వేగం కన్నా ప్రాణం విలువైనది: ఎస్ఐ

ప్రజాశక్తి-సంతమాగులూరు

వేగం కన్నా ప్రాణం చాలా విలువైందని, వెలకట్టలేనిదని ఎస్ఐ ఎంవి శివకుమార్ తెలిపారు. శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమం సందర్భంగా మండలంలోని ఏల్చూరు టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనదారులను ఆపి వారి వాహనాల రికార్డులను, డ్రైవింగ్ లైసెన్సులను, ఆర్‌సి, ఇన్సూరెన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలన్నారు. వాహనాల మీద పెండింగ్‌లో ఉన్న ఈ-చలానాలను త్వరగా క్లియర్ చేసుకోవాలన్నారు. అవి లేనియెడల వాహనాలను సీజ్ చేసి కోర్టుకు పంపుతామని అన్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-కొల్లూరు

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని కొల్లూరు ఎస్ఐ రాజ్యలక్ష్మి అన్నారు. ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న ఆమె శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో తగు జాగ్రత్తలు తీసుకుని ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూస్తామని, శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రశ్న లేదని ఆమె అన్నారు.

రోటరీ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి-పర్చూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ కు నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. క్లబ్ అధ్యక్షుడిగా నాగబైరు శ్రీనివాసరావు, కార్యదర్శిగా పంబి సదానంద రెడ్డి, కోశాధికారిగా కోమటి ఆంజనేయులుతో పాటు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.


నాగబైరు శ్రీనివాసరావు

బారికేడ్లు అందజేత

పర్చూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ సభ్యుడు మరియు దాత రావి సతీష్ బాబు సౌజన్యంతో సర్వో ఆయిల్ వారి ఆర్థిక సహకారంతో పర్చూరు పోలీసు వారికి ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా 4 బారికేడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ పంబి సదానందరెడ్డి, సభ్యులు కోట శ్రీనివాసరావు, కోట హరిప్రసాద్, తోకల కృష్ణమోహన్, గడ్డిపాటి శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, పాబోలు ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

4న పర్చూరులో జాబ్ మేళా

ప్రజాశక్తి-పర్చూరు: బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, కార్యాలయం, సీడాప్ మరియు ఉపాధి కల్పన సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన బిఎఆర్ అండ్ టిపి జూనియర్ కాలేజ్, పర్చూరులో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్చూరు నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన హీరో మోటార్, పర్‌పెక్ట్ సొల్యూషన్స్, మరియు కళ్లం టెక్స్ టైల్స్ కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.8,500/- నుంచి రూ.17,000/- వరకు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఎస్-ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో ఏదైనా డిగ్రీ, పిజి, బీటెక్ విభాగాల వరకు చదువుకున్న, 18-27 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్‌పోర్ట్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

లబ్ధిదారులను పిలవకుండా..

జగనన్న సురక్ష కార్యక్రమమేంటి?

ఇన్‌ఛార్జి వరికూటి ఆగ్రహం

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగనన్న సురక్ష కార్యక్రమంలో అవసరమున్న లబ్ధిదారులు లేకుండా.. వాళ్లని పిలవకుండా ఇలా కార్యక్రమం నిర్వహించడం ఏమిటని కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని పాకల, ఊళ్ళపాలెం గ్రామాల్లో మొదలైన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ముందుగా వాలంటీర్ల హాజరును పరిశీలించారు. కార్యక్రమానికి ప్రధానమైన వాలంటీర్లే హాజరుకాకపోతే ఇక కార్యక్రమం ఎలా ముందుకు పోతుందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైన లబ్ధిదారులు ఎవరూ కార్యక్రమానికి రాకపోవడంపై ఇటు అధికారులు, ప్రజాప్రతినిధులతోపాటు తాను కూడా ఈ కార్యక్రమంలో ఫెయిల్ అయ్యానని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. పాకల గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని వాలంటరీ చెబుతుంటే.. ఆ సమస్యల పరిష్కారం చేసుకునేందుకు జనాల్ని పిలవకుండా వదిలేయటంపై వాలంటీర్లను ప్రశ్నించారు. గ్రామంలో సమస్యలు చాలా ఉన్నాయని ప్రతి ఇంటిలో ఏదో ఒక సర్టిఫికేట్ సమస్య ఉందని, వాటిని పరిష్కారం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దానికోసం మరొకసారి సర్వే చేయాలని సూచించారు. ఊళ్ళపాలెం గ్రామంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. 30 మంది వాలంటీర్లలో పది మంది హైదరాబాదులో ఉంటున్నారని, ఇక్కడ ప్రజలకు అన్యాయం జరుగుతుందని గ్రామ పెద్దలు ఆయన దష్టికి తీసుకువచ్చారు. పనిచేయని వాలంటీర్లను గహసారథులను వెంటనే తొలగించాలని వరికూటి సూచించారు. ఊళ్లపాలెం గ్రామంలో కూడా ప్రతి ఇంటికీ సమస్యలు ఉన్నాయని తక్షణం పరిష్కారం అయ్యేలా చూడాలని మరోసారి సర్వే చేసి ప్రతి ఇంటి సమస్య పరిష్కారం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబానికీ కావలసిన సర్టిఫికెట్లు తక్షణం వచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లోకి పంపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమస్యల పరిష్కారం చేయమంటే అవి చేయించుకునేందుకు నాయకులు, ప్రజాప్రతినిధులు ఫెయిల్ అయితే పేద ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. మీటింగులు పెట్టుకొని బిస్కెట్, కాఫీల కోసం వచ్చామా? అంటూ హెచ్చరించారు. పద్ధతులు మార్చుకొని అందరి కలిసికట్టుగా పని చేసుకోవాలని అశోక్‌బాబు సూచించారు. వీరి వెంట మండల పరిషత్ అభివద్ధి అధికారి షేక్.జమీఉల్లా, తహశీల్దార్ సిహెచ్.ఉష, ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్‌ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సర్పంచులు పాకనాటి అనసూర్యమ్మ, బల్లెల ప్రభాకర్‌రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్, తన్నీరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



యర్రగొండపాలెంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను ఉపసంహ రించుకోవాలని స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయ ్టను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామ పక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిర సన కార్యక్రమంలో భాగంగా యర్రగొండపా లెం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు కెవి కష్ణగౌడ్, జి గురునాథం, బాణాల రామయ్య, సీపీయం నాయకులు అమీర్ బాషా, జనసేన నియోజకవర్గ ఇంచార్జి భీమిశెట్టి వెంకటేశ్వర్లు, సాయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు బాలకష్ణ రెడ్డి, వెంకట శివయ్య, గుంటూరు శ్రీను, ఆవుల యోగయ్య, వెంకటాద్రిపాలెం సర్పంచ్ శ్రీశైలపతి నాయుడు పాల్గొన్నారు.

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కళ్ళుగప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, వినియోగ చార్జీలు.. ఇలా పలు రకాల చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపుతుందని, స్మార్ట్ మీటర్లతో వినియోగదారులను మరో కరెంటుషాక్ రాష్ట్ర ప్రజలపై పడుతుందని సిపిఐ జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి, సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. పామూరు శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. నిరసనకు ఏఐటీయూసీ మస్తాన్‌రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాయకులు వి.సుబ్బారావు, మోహన్, నరసింహారావు, సిహెచ్.వెంకటేశ్వర్లు, కె.శంకర్, పి.రామయ్య, పిచ్చిరెడ్డి, 11వ వార్డు మెంబర్ షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.



వైద్యులను సత్కరిస్తున్న దృశ్యం

కిమ్స్‌లో వైద్యులకు సన్మానం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎగ్జి కూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, మెడికల్ సూపరింటెండెంట్ టి.శ్రీహరిరెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.అంకిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన

ప్రజాశక్తి-కొత్తపట్నం

అల్లూరు గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు డిఎంహెచ్‌పి టీమ్ మానసిక ఆరోగ్య సమస్యలపై శనివారం అవగాహన కల్పించారు. మానసిక సమస్య లను అధిగమించడానికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌పి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.చంద్రశేఖర్, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కెవి.సుబ్బారావు, స్థానిక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ త్రినాథ్, కోఆర్డినేటర్ బి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అక్రిడిటేషన్లు మంజూరు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్


జిల్లాలో మీడియాలో పనిచేస్తున్న 272 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్, మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో అక్రిడిటేషన్ కార్డులు అందించారు.

అన్ని రంగాల సాధికారతకు కృషి

త్రిపర్ణో చిట్టితోటి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అన్ని రంగాలు సాధికారత దిశగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని, ప్రపంచంలో అభివధి నమూనాలను జగన్ అమలుచేస్తున్నారని ఫౌండేషన్ ప్రతినిధి యువకుడు త్రిపర్ణో చిట్టితోటి వివరించారు. ఒంగోలులో ఉపాధ్యాయులు మరియు వివిధ రంగాలకు ప్రస్తుత ప్రభుత్వ అభివద్ధి నమూనాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా త్రిపర్ణో వివరించారు. అండర్ గ్రాడ్యుయేట్ బెంగళూరు ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన త్రిపర్ణో జగన్‌మోహన్‌రెడ్డిపై వున్న అభిమానంతో పూర్తిస్థాయి పరిశోధన చేసి గణాంకాలతో సహా రాష్ట్ర అభివద్ధిని వివరించారు. విద్య, వైద్య, రంగాల్లో గణనీయంగా సాధించిన అభివృద్ధిని వివరించారు. చిన్నవయసులో అద్భుతమైన ప్రజెంటేషన్ ఇచ్చిన చిట్టితోటిని పలువురు అభినందించారు. వీరి తండ్రి డాక్టర్ జీవన్ ఒంగోలులో ప్రముఖ వైద్యులు. వైఎస్సార్సీపీ వైద్యవిభాగం బాపట్ల, పల్నాడు, ప్రకాశం రీజినల్ కోఆర్డినేటర్‌గా వున్నారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మనిబాబు, కేంద్రీయ విశ్వవిద్యాలయ కమిషనర్ చెల్లి ప్రసాదరావు, టీచర్స్ అసోసియేషన్ కొండారెడ్డి, ఎంబి నాగేంద్రవదన్, పారిశ్రామిక వేత్త వీరాంజనేయులు, రచయిత నూకతోటి రవికుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న త్రిపర్ణో చిట్టితోటి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికీ అందాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శనివారం ఆమె ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబుతో మండలంలోని బండ్లమూడి, చీమకుర్తి 1, 2 సచివాలయాలలో జరిగిన సురక్ష పథకం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన పేదలకు పలు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం వలన ఎక్కడైనా, ఎప్పుడైనా ఏ లబ్దిదారుడికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే గుర్తించాలన్నారు. వారికి 24గంటలలో పథకాలు అందించాలన్నారు. ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు మాట్లాడుతూ సురక్ష పథకం మంచి కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చల్లాఅంకులు, వైస్ ఛైర్మన్ బి వెంకటరెడ్డి, జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, వైఎస్‌పి మండల కన్వీనర్ పమిడివెంకటేశ్వర్లు, జడ్‌పి జిఈఓ జాలిరెడ్డి, కౌన్సిలర్లు తప్పెటబాబూరావు, సిహెచ్ మస్తాన్‌రెడ్డి, మంచాహరికృష్ణ, భీమనవెంకటరావు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి

విద్యుత్ భారాలపై పోరు



పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ప్రజలపై వివిధ పేర్లతో విద్యుత్ భారాలను వేయటాన్ని నిరసిస్తూ బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని విద్యుత్ కార్యాలయాల వద్ద వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన లు, ధర్నాలు నిర్వహించారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారు. అసలు వాడుకున్న బిల్లు కంటే ప్రభుత్వం వివిధరూపాల్లో వేసిన ఛార్జీలు అధికంగా వుంటున్నాయి. రాబోయే కాలంలో సర్దుబాటు చార్జీల విధానం రద్దు కావాలని, ట్రూ అప్ చార్జీలు వసూలు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదని, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పేర్లతో ప్రజలపై భారాల వేయడాన్ని ఆపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికే పలు పథకాల అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జగనన్న సురక్ష కార్యక్రమం అమలులోకి తెచ్చింది. ప్రభుత్వ పథకాలు, సేవలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జూలై 1 నుంచి సచివాలయం వారీగా జరుగనున్న సభల్లో అధికారులతో పాటు వైసీపీ నాయకులు కూడా క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి క్యాంపులో పార్టీ కీలక నేతలు క్రియాశీలకంగా పాల్గొనేలా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు చూడాలని పార్టీ పెద్దల నుంచి ఆదేశాలు వచ్చాయి. ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గ పరిధిలోని సచివాలయాల్లో నిర్వహించే శిబిరాల్లో పాల్గొనాలని చెప్పడంతో శనివారం ప్రారంభం అయిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు. సురక్ష క్యాంపెయినింగ్ సమయంలో పథకాలు లేదా పత్రాలకు సంబంధించి తమకు ఎలాంటి సమస్యలు లేవని పౌరులు పేర్కొంటే సీఎంతో వారు ప్రశంసలు పంచుకోవడానికి "థాంక్యూ జగనన్న" అని టైప్ చేసి 90526 90526 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపే చర్యలు చేపట్టారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ లు, వైసీపీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుకు పార్టీ నాయకత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా జగన్‌ను ఎన్నుకోవడం జరిగింది. కానీ ఏడాది కాలంగా జిల్లా, అసెంబ్లీ, మండల, పట్టణ కమిటీల ఎంపిక జరిగింది లేదు. అలాగే పార్టీ అనుబంధం సంఘాల ఎన్నికలు జరగలేదు. ఈ వారంలో వైసీపీ అనుబంధ విభాగ కమిటీల ప్రతిపాదనలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపాలని పార్టీ నుంచి ఆదేశాలు రావడంతో ఈ మేరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ ఇంచార్జిలు, ఎమ్మెల్యే లు కసరత్తు ప్రారంభించారు.

ప్రకాశం జిల్లా పరిషత్ సమావేశంలో అధికార పార్టీకి చెందిన జడ్పిటిసిలు తమ ఆవేద వ్యక్తం చేశారు. తాము అధికార వైసీపీ తరుపున ఎంపిక అయినప్పటకీ తమ ఎలాంటి ప్రాతినిధ్య లభించడం లేదన్నారు. తమ మండలాల్లో తాము చేపట్టిన పనులకు సంబందించిన బిల్లులు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంతాల్లో పార్టీ ఇంచార్జిలుగా ఉన్నవారు తమ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. గ్రానైట్, గ్రావెల్, ఇసుక అక్రమ తరలింపుల కారణంగా పెద్దఎత్తున ప్రభుత్వ ఆదాయంకు గండిపడుతుందన్నారు. ఇలాంటి వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. మండలాల్లో అభివద్ధి పనుల అమలు కోసం జడ్పిటిసిలకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా